మాతా, శిశు కేంద్రంలో శిశువు మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని

పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 19 : నిర్మల్ మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలం ఆలూరుకు చెందిన గర్భిణీ ఉల్లెంగ గంగామణి పురుటి నొప్పులతో సోమవారం రాత్రి పట్టణంలోని మాతా, శిశు ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. మొదటి కాన్పు కావడంతో సాధారణ ప్రసూతి కొరకు ప్రయత్నం చేశారు. మంగళవారం కడుపులోనే శిశువు మృతి చెందడంతో ఆపరేషన్ చేసి శిశువును బయటకు తీశారు. వైద్యులు ఆపరేషన్ చేయమని తాము చెప్పినా చేయకుండా సాధారణ కాన్పు కొరకు ప్రయత్నం చేయడం వల్లే మృతి చెందిందని వైద్యులు, ఏఎన్ఎం నిర్లక్ష్యంతోనే శిశువు మృతి చెందిందని తండ్రి దేవేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటోను ఢీ కొన్న లారీ: పది మంది కూలీలకు గాయాలు

నేరడిగొండ, నవంబర్ 19 : చించోలి హనుమాన్ మందిరం సమీపంలో ఆటోను లారీ ఢీ కొట్టిన ఘటనలో పది మందికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన కూలీలు పత్తి ఏరడానికి వచ్చారు. ఆటోలో ఎక్స్‌రోడ్డు నుంచి బోథ్ వైపునకు ఆటో వెళ్తుండగా, బోథ్ వైపు నుంచి లారీ వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా ఆటోను లారీ ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఐదుగురు కూలీలకు తీవ్ర గాయాలు కాగా, మరో ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వారిని స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

బావిలో పడి యువకుడి మృతి

ఇచ్చోడ, నవంబర్ 19: ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం ఇచ్చోడలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఇస్లాంనగర్‌కు చెందిన లాండిగే వెంకట్ (19) తన అన్న పవన్‌తో కలిసి కందిపంటకు మందు కొట్టడానికి వెళ్లాడు. వెంకట్ బావి దగ్గర నీరు తీసుకురావడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందాడు. తండ్రి దీపక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

PUBLIC NOTICE

All the general public hereby informed that **Sri.Chinthakindi Shekhar S/o. Rajanna,** Occ: Business, R/o. H.No.6-17, Pembi Village & Mandal, Dist. Nirmal intended to deposit his title deeds of the over the property of the house no.4-24A10 (Malige) constructed in land pertains to Sy.No. 318, admeasuring 9'x45'=405 Sq. feet=45 Sq.yards = 37.62 Sq. meters, in which RCC Ground floor plinth area 225 Sq.feet situated at Pembi village & Mandal, Dist. Nirmal, Telangana State which is bounded by East: site of Madasu nagaraju, West: Sathanpally to Pembi R & B road, North: H.No.4-24A9 (Malige), South: H.No.4-24A11 (Malige) At present Sri. **Chinthakindi Shekhar S/o. Rajanna** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Khanapur the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal, Dist.Nirmal,
Cell: 9959298938

మార్కెట్ యార్డులో నిరుపయోగంగా వాహనాలు తూకం వేసే కాంటా

నిరుపయోగంగా మారిన ఎడ్లబండ్లనుతూకం వేసే కాంటా

వాహనంలో పత్తి పంటను నింపుతున్న హమాలీలు

ఎలక్ట్రికల్ కాంటాపై తూకం వేస్తున్న పత్తి బస్తాలు

దళారుల దోపిడీ

- ధరలతో పాటు తూకంలో భారీగా కోతలు
- పట్టించుకోని అధికారులు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు

ఇంద్రవెల్లి, నవంబర్ 19: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో పత్తి, సోయాబీన్ పంటలు విక్రయిస్తున్న రైతులను దళారులు దోపిడీ చేస్తున్నారు. దీనికి తోడు సంబంధిత శాఖల అధికారులతో పాటు తునికల కొలతల అధికారుల పర్యవేక్షణ కరువైంది. కొనుగోలు లైసెన్స్ లేని దళారుల వ్యవస్థ రేచ్చిపోతున్నారు. దళారులు నిర్ణయించిన ధరను చెల్లిస్తూ తేమ శాతం, తూకంలో కోతలు విధించి పత్తి పంటను కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సీసీఐ ద్వారా పత్తి పంటలకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 7,521 మద్దతు ధర చెల్లించగా, సోయాబీన్‌కు క్వింటాల్‌కు రూ.4,892 మద్దతు ధరను చెల్లించి పంటలను కొనుగోలు చేస్తున్నది. దళారులు మాత్రం ప్రభుత్వం ధరకు భిన్నంగా పత్తి పంట క్వింటాల్‌కు రూ. 6,700 నుంచి 6,800, సోయాబీన్ క్వింటాల్ ధర రూ.4,200 నుంచి రూ.4,400 వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండల రైతులు ఆర్థికంగా నష్టపోతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన జిల్లా అధికారులు పట్టించుకొని తమకు పూర్తి న్యాయం చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

కొనుగోలు చేసిన పత్తి, సోయాబీన్

రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటాం

పంటల కొనుగోలులో రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటాం. లైసెన్స్ లేకుండా ఎవరైనా పంటలు కొనుగోలు చేసిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తాం. పంటలకు చెల్లించే ధరలతో పాటు తూకంలో కోతలు విధించి కొనుగోలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయి. మార్కెట్ యార్డులో ఉన్న వాహనాలతోపాటు ఎడ్లబండ్ల తూకాలు ఉపయోగంలోనే ఉన్నాయని, వ్యాపారస్తులు తమ వాహనాలను తూకం వేసుకోవచ్చు.

- దేవన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి

పట్టభద్రుల ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలి

ఎదులాపురం, నవంబర్ 19 : 2024-25 ఫిబ్రవరిలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల ప్రక్షాన ప్రశ్నించే గొంతున చట్టసభల్లోకి పంపాలని పట్టభద్రులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజారాం యాదవ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయ, అధ్యాపక వర్గాలు, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, న్యాయవాదులను ఆయన కలిసి ఓటు నమోదుకు చొరవ తీసుకోవాలని కోరారు. అంతకుముందు మాజీమంత్రి జోగు రామన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష సాధనలో విద్యార్థి నాయకుడిగా ఓయూ జేఏసీ అధ్యక్షుడిగా పని చేసిన తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఉద్యమ కారుడివైన తనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు చట్టసభల్లోకి వెళ్లాలంటే విద్యావంతులైన గ్రాడ్యుయేట్స్ తమ ఓటును విధిగా నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టీవైజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, నాయకులు బుట్టి శివకుమార్, నవీన్ యాదవ్, రవికాంత్ యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజారాం యాదవ్

అంతర్జాతీయ బ్యాంకింగ్ సదస్సుకు పట్టణవాసి ఎంపిక

మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ చారి

ఎదులాపురం, నవంబర్ 19 : థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు జరుగుతున్న అంతర్జాతీయ బ్యాంకింగ్ సదస్సు ఆదిలాబాద్‌లోని సినిమా రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ మెయిన్ బ్రాంచ్‌లో డిప్యూటీ మేనేజర్‌గా పని చేస్తున్న బెజ్జంకి భరత్ తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైనట్లు బ్యాంక్ మేనేజర్ చారి తెలిపారు. ఈ సదస్సులో బ్యాంకింగ్ సంస్కరణలు, సేవలు, సైబర్ క్రైమ్, డిజిటల్ కరెన్సీ, ఆన్‌లైన్ పేమెంట్ అంశాలపై సెమినార్ ఉంటుందని, ఈ సదస్సుకు ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి దాదాపు 200 మంది బ్యాంకు ఉద్యోగులు పాల్గొంటున్నారని చారి పేర్కొన్నారు. బెజ్జంకి భరత్ బ్యాంకాక్ సదస్సు ఎంపికైన సందర్భంగా బ్యాంకు సిబ్బంది, కుటుంబ సభ్యులు బంధువులు, మిత్రులు, అభినందనలు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

ఎదులాపురం, నవంబర్ 19 : వివిధ కారణాలతో పొగొట్టుకున్న 24 సెల్ ఫోన్లను బాధితులకు ఎస్పీ గౌష్ ఆలం తిరిగి అందజేశారు. మంగళవారం ఆదిలాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జైనథ్, బేల పోలీస్ స్టేషన్‌లో సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న నమోదైన కేసులలోని బాధితులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న సెల్‌ఫోన్లపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తిరిగి అందించే విధంగా కార్యాచరణలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీ సురేందర్ రావు, జైనథ్ సీఐ డీ సాయినాథ్, ఎస్ఐ డీ రాధిక, ఏఎస్ఐ సిరాజ్ ఖాన్, సంజీవ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

కుంటాల, నవంబర్ 19 : చాత గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి కులకర్ణి సుభాష్, కుటుంబ సభ్యులు లింబా(బీ) గ్రామంలోని దత్తాత్రేయ మందిరానికి రూ.51వేలు విరాళాన్ని మంగళవారం గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దత్తురాం, నాగమణి, లింగన్న, అశోక్, ఆనంద్ పాల్గొన్నారు.

తుడుందెబ్బ మహాసభను విజయవంతం చేయాలి

ఎదులాపురం, నవంబర్ 19 : ఉట్నూర్‌లో ఈ నెల 20వ తేదీన జిల్లా తుడుందెబ్బ మహాసభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర కో కన్వీనర్ గణేశ్ తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని కుమ్రం భీం కాలనీలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుడుందెబ్బ జిల్లా, డివిజన్, మండల కమిటీలతో పాటు అనుబంధ సంఘాలు ఆదివాసీ విద్యార్థి, ఆదివాసీ మహిళా ఆదివాసీ నిరుద్యోగ ఆదివాసీ రైతు ఆదివాసీ యువజన సంఘాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ వెట్టి మనోజ్, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ రేణుక, ఇందిర, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా కోకన్వీనర్ మర్సుకోల అశోక్, ఆదివాసీ మహిళా సంఘం డివిజన్ కోకన్వీనర్ సోయం లలిత, ఆదిలాబాద్ రూరల్ మండలాధ్యక్షుడు కేశవ్‌రావ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
బిర్లా: 91827 77671, 91827 77677

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

పెంబి, నవంబర్ 19: వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి రాజేందర్ అన్నారు. మంగళవారం పెంబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో సమావేశమయ్యారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది రవీందర్, శివకుమార్, శాంతన్, ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ వీరుడు కేసీఆర్

ఉట్నూర్ రూరల్, నవంబర్ 19 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బాదావత్ పుర్ణచందర్ నాయక్ అన్నారు. హైదరాబాద్‌లోని దాస్యశ్ర హోటల్‌లో నిర్వహించిన కేసీఆర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమానికి మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు, సినీనటి రోజాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన ఉద్యమకారుడు కేసీఆర్ అని అన్నారు. రాకింగ్ రాజేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రాన్ని 22న రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేయనున్నారని తెలిపారు. అనంతరం సినీనటి రోజా, రాకింగ్ రాజేశ్ కలిసి పూర్ణచందర్‌నాయక్‌ను సన్మానించి బహుమతి ప్రదానం చేసి శాలువాతో సత్కరించారు.

నియామకం

నర్సాపూర్ (జీ), నవంబర్ 19 : మండల కేంద్రానికి చెందిన దర్శనం రాజును మాదిగల అంబేద్కర్ జిల్లా అర్గనైజేషన్ సెక్రటరీగా నియమితులయ్యారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు లింగన్న, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్ ఆయనను నియమించినట్లు పేర్కొన్నారు.

పల్లె ప్రకృతివనాలు, నర్సరీలు సందర్శన

సోన్, నవంబర్ 19: నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలోని పల్లె ప్రకృతివనం, నర్సరీలను మంగళవారం డీఆర్డీవో విజయలక్ష్మి సందర్శించారు. నర్సరీతో పాటు పల్లె ప్రకృతి వనంలో పెంచుతున్న మొక్కలను సంరక్షించాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో గజానాన్‌రావు, ఏపీవో తుల రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సరిత, నాయకులు ఉన్నారు.

సామూహిక సత్యనారాయణ వత్రాలు

బాసర, నవంబర్ 19 : బాసర సరస్వతీ ఆలయంలో మంగళవారం కార్తీక మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రత పూజలు నిర్వహించారు. వైదిక బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సత్యనారాయణ వ్రత పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సోన్, నవంబర్ 19: కడ్తాల్ గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డితో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ భీంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగదాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

సారంగాపూర్, నవంబర్ 19: జామ్ గ్రామంలోని బాలికల గురుకులం విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా కంజర్ల గ్రామంలో నిర్వహించిన గురుకులాల 10వ జోనల్‌మీట్ పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. అండర్-19 టెన్నికైట్ విభాగంలో నిరోజ, రుచిత, అండర్-17 క్యారమ్ విభాగంలో కావేరి, గంగోత్రి ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. అండర్-19 టెన్నికైట్ రాష్ట్రస్థాయి పోటీలకు నిరోజ, రుచిత, కబడ్డీలో అపర్ణ, అండర్-19 ఖోఖోలో మానస, అండర్-14 కబడ్డీకి కీర్తన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినులను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాధిక, సీనియర్ వీపీ నిహారిక, జూనియర్ వీపీ స్వరూప, పీఈటీ సుస్మిత, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

ఎదులాపురం, నవంబర్ 19: క్రీడాకారులు ప్రతిభ కనబర్చి జోనల్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని రైల్వే బోర్డు సలహా మండలి సభ్యుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రఘుపతి అన్నారు. ఏసీఎస్ ఆధ్వర్యంలో అండర్-17 క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. దీనికి ఆయన హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ ఆడి ప్రారంభించారు. ఆదిలాబాద్ నుంచి హిమతేజ రంజి ట్రోఫిలో రాణిస్తున్నారని ఉష్కం రఘుపతి తెలిపారు. కార్యక్రమంలో గిరిజన క్రీడాల అభివృద్ధి అధికారి పార్థసారథి, ఎస్ఎఫ్ కార్యదర్శి కాంతారావ్, పేట సంఘం నాయకులు ఎన్ స్వామి, కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఇచ్చోడ, నవంబర్ 19: నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర) ఇచ్చోడకు చెందిన పదో తరగతి విద్యార్థులు జ్ఞానేశ్వర్, సచిన్, శ్రీకాంత్, శేఖర్, సతీశ్ ఫిజికల్ డైరెక్టర్ ఏ సాయి సారథ్యంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. బీ శేఖర్ అనే విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థులను, పీడీ సాయిని ఆదిలాబాద్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఆగస్టీన్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రావ్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ భోజన్న, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీవాణి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ముథోల్, నవంబర్ 19 : నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్‌పోటీల్లో ముథోల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి బాలరాజు ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సింహరెడ్డి తెలిపారు. ఈ పోటీలు డిసెంబర్ 2 నుంచి 6 వరకు న్యూఢిల్లీలో జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థిని ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది అభినందనలు తెలిపారు.

మద్యం సీసాలు అప్పగింత

నిర్మల్ అర్బన్, నవంబర్ 19 : గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ నుంచి నిర్మల్‌కు వచ్చిన రాజధాని ఏసీ బస్సుల్లో దొరికిన మూడు వ్యాట్ 69 విస్కీ బాటిళ్లను మంగళవారం నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, డిపో క్యాషియర్ రాజశేఖర్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న వాహనాలు సీజ్

బేల, నవంబర్ 19: కంగార్పూర్ గ్రామ శివారులోని పెన్‌గంగ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను పోలీసులు మంగళవారం తెల్లవారు జామున సీజ్ చేసినట్లు ఎస్ఐ రాధిక తెలిపారు. కంగార్పూర్ గ్రామ శివారులోని పెన్‌గంగ నుంచి ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం మేరకు తెల్లవారు జామున వెళ్లి పట్టుకోగా రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీ వాహనాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి తగు చర్యలకు మైనింగ్ అధికారులు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ఖానాపూర్ రూరల్, నవంబర్ 19: ఖానాపూర్ మండలంలోని గోసంపల్లె గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఓ చోట నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ తెలిపారు. గొసంపల్లె తనిఖీలు చేయగా సుమారు 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. బియ్యం నిల్వ చేసిన వారి అచూకీ తెలియకపోవడంతో విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

బొలెరోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

ఇచ్చోడ, నవంబర్ 19 : మండలంలో బొలెరో మ్యాక్స్ వాహనాన్ని మంగళవారం ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. బోథ్ నుంచి ఆర్టీసీ బస్సు ఆదిలాబాద్ వైపు వెళ్తుండగా మండల కేంద్రంలో పక్కన వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఢీ కొట్టడంతో ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. కాగా ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు.

గురుకుల కళాశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే

ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థినులు

బోథ్, నవంబర్ 19: బోథ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (కళాశాల) బాలికలలో మంగళవారం సెల్ఫ్ గవర్నమెంట్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పోశెట్టి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలన్నారు. పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీ సంగీత, వైస్ ప్రిన్సిపాళ్లు లత, మాధవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో వైట్ కోట్ సెర్మని

వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య విద్యార్థులు, ప్రొఫెసర్లు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 19: నిర్మల్ వైద్య కళాశాలలో 2024-25 బ్యాచ్ కు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం వైట్ కోట్ సెర్మని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

ఉట్నూర్ రూరల్, నవంబర్ 19: పులిమడుగు గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను మంగళవారం రాష్ట్ర పరిశీలకులు దీప్తి బట్నీ పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మండల ప్రత్యేకాధికారి సుధాకర్, డీఎల్‌పీవో ఫణిందర్, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో మహేశ్, ఎన్యుమరేటర్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి నవీన్ ఉన్నారు.

ఖానాపూర్, నవంబర్ 19: సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం కోరారు. ఖానాపూర్ మున్సిపాలిటీలోని 9, 12వ వార్డుల్లో కొనసాగుతున్న ఇంటింటా సర్వేను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కమిషనర్ మనోహర్, ఎంపీడీవో సునీత, ఏఎస్‌వో సదాశివ్, ఎంపీవో రత్నాకర్ రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

తలమడుగు, నవంబర్ 19 : సుంకిడి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పరిశీలించారు. ఆమె వెంట ఎన్యుమరేటర్లు ఉన్నారు.

కుంటాల, నవంబర్ 19 : మండలంలోని కల్లూరు, ఆయా గ్రామాల్లో సర్వే పని తీరును డీపీవో శ్రీనివాస్ పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు.

ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

బోథ్, నవంబర్ 19 : సానాల వివేకానంద పాఠశాలలో మంగళవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఓరుగంటి ఇస్తారి, ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య, కోస్మెట్ శుద్ధోధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్